నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# వనపర్తి
సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023
WANAPARTHY
పేజీలు : 12
PAGES



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ మంత్రి నాగం

- గులాబీ గూటికి చేరిన నాగం జనార్దన్‌రెడ్డి
- వాడిపోయిన 'కమలం' : బీఆర్‌ఎస్‌లోకి మాజీ మంత్రి చంద్రశేఖర్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హీటెక్కిన రాజకీయాలు



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



జీఎంఆర్‌కు టికెట్ రద్దు చేయాలంటూ కొత్తకోటలో నిరసన చేపడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

# ప్రతిపక్షాలకు ఝలక్

## కాంగ్రెస్‌కు షాక్‌మీద షాకులు

- 'చేయి' వదిలి 'కారు' ఎక్కుతున్న ప్రధాన నేతలు
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్
- రేవంత్‌పై దేవరకద్ర నాయకుల నిప్పులు
- 'జీఎంఆర్' టికెట్ రద్దు చేయాలని ఆందోళనలు
- అధిష్టానం నిర్ణయంపై తేరుకోని మేఘారెడ్డి
- వనపర్తిలో తన మద్దతుదారులతో సమావేశం

వివరాలు 4లో..

ప్రతిపక్ష పార్టీలకు షాక్ మీద షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులను ఖరారు చేసినప్పటి నుంచి అసంతృప్తి సెగలు రగులుతుండగా.. ఎంతటికీ చల్లారడం లేదు. కాంగ్రెస్, బీజేపీలను సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా వీడి బీఆర్‌ఎస్ గూటికి చేరుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డబ్బులకు టికెట్లను అమ్ముకుంటున్నాడని, పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన తనను కాదని వేరేవారికి కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన గుర్రుగా ఉన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. నాగంను బీఆర్‌ఎస్‌లోకి రావాలంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గం నుంచి ప్రదీప్‌కుమార్ గౌడ్‌ను కాదని జి.మధుసూదన్‌రెడ్డికి కేటాయించడంతో ఆ పార్టీ నేతలు తిరుగుబాటుకు దిగారు. ఆయా మండలాల్లో కాంగ్రెస్ నేతలు ఎక్కడికక్కడ ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తున్నారు. జీఎంఆర్‌కు టికెట్‌ను వెంటనే రద్దు చేయాలని.. లేకుంటే పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తున్నారు. వనపర్తి నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ మేఘారెడ్డి షాక్ నుంచి తేరుకోవడం లేదు. తన మద్దతుదారులతో సమావేశమై టీపీసీసీ చీఫ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించకుంటే స్వతంత్రంగా బరిలో దిగి.. చిన్నారెడ్డికి డిపాజిట్లు గల్లంతు చేస్తామని శపథం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ బీజేపీ టికెట్ కోసం మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ దరఖాస్తు చేసుకున్నా.. ఆయనను కాదని రాజకీయ అనుభవం లేని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కొడుకు మిథున్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో షాక్‌కు గురై పార్టీకి రాజీనామా చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ బండ ప్రకాశ్.. చంద్రశేఖర్‌ను బీఆర్‌ఎస్‌లోకి రావాలని ఆహ్వానించగా మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



బీఆర్‌ఎస్‌లో చేరిన 12వవార్డుకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ నాయకులతో మంత్రి నిరంజన్‌రెడ్డి

## నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- అమ్మ, నల్ల చెరువులను తాగునీటికి అనుకూలంగా తీర్చిదిద్దుతా
- ఇప్పుడు చేసింది పావులవంతే..
- రాష్ట్రం పురోగాభివృద్ధి సాధించాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు

8 లో..

'నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం.. అమ్మచెరువు, నల్లచెరువులను తాగునీటికి అనుకూలంగా తీర్చిదిద్దిందేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.. ఇప్పటి వరకు కేవలం పావుల వంతు అభివృద్ధే చేశాం..రాష్ట్రం, నియోజకవర్గం మరింత పురోగాభివృద్ధి సాధించాలంటే కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం..' అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి సంతోష్ కుమార్ యాదవ్‌తోపాటు జిల్లా కేంద్రంలోని రాజనగరం, వడ్డెవీధి, ఖిల్లాఘణపురం మండలంలోని పర్వతాపురం గ్రామానికి చెందిన పలువురు ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసం వద్ద ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

-వనపర్తి,అక్టోబర్ 29

# వ్యవ'సాయం'

- అన్నదాతలకు సర్కారు అండ
- 11విడుతల్లో రూ.1600కోట్ల సాయం
- 'రైతుబంధు'తో మారిన స్వరూపం
- పెట్టుబడి సాయం పెంపుదల
- వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.12వేలు
- ఏటా రూ.500 చొప్పున పెంపు
- ఐదేండ్లలో రూ.16వేలకు చేరనున్న సాయం

2

అన్నదాతకు బీఆర్‌ఎస్ సర్కారు అండగా నిలుస్తున్నది. పెట్టుబడి కోసం రైతన్నలు ఇబ్బంది పడకూడదని రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఆపన్న హస్తం అందిస్తున్నది. ఎకరాకు రూ.5వేల చొప్పున ఏడాదికి రూ.10వేలు అందజేస్తూ రైతుకు భరోసా కల్పిస్తున్నది. జిల్లాలో ఇప్పటికే 11విడుతల్లో రూ.1600కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసింది. దీంతో కర్షకుల్లో నమ్మకం పెరిగి సాగు సంబురంగా చేసుకుంటున్నారు. పెరిగిన వ్యవసాయ పెట్టుబడుల నేపథ్యంలో సీఎం కేసీఆర్ మరోసారి సాయాన్ని పెంచనున్నట్లు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించారు. వచ్చే ఏడాది నుంచి ఎకరాకు




రూ.12వేల పెట్టుబడి సాయం అందజేస్తూ ఏడాదికి రూ.500 చొప్పున ఐదేండ్లలో రూ.16వేల వరకు పెంచడానికి నిర్ణయించింది. దీంతో అన్నదాతల్లో మరింత ఉత్సాహం నెలకొన్నది.

-వనపర్తి, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)